కడప పెద్ద దర్గా ఉరుసు విజయవంతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలు విజయవంతంగా జరగడం చాలా సంతోషంగా ఉందని టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు జీలాని బాషా, టిడిపి నగర ఉపాధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్, కడప టిడిపి మైనార్టీ నగర అధ్యక్షుడు ఖాజా పీర్ లు లు పేర్కొన్నారు. కడప నగరంలోని మోచంపేట లోని అయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి అధికారులతో సామాన్వయం చేసి -5లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

అన్నమయ్య జిల్లా

శుక్రవారం 22, నవంబరు 2024

8 పేజీలు

చంద్రబాబు ప్రభుత్వంలో..

ఏరులై పారుతోన్న మద్యం

విశాలాంంధ్ర-కడప కార్పొరేషన్: చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. మద్యం ఏరులై పారుతున్నప్పుడు ఆడబిడ్డల మెడలో తాళిబొట్టు తెగవా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు అందర్నీ మోసం చేసి తన ఖజానాను నింపుకుంటున్నాడని అన్నారు. గురువారం వైసిపి కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు మద్యం ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారన్నారు. మద్యం షాపులు సంఖ్య తగ్గించి పర్మిట్ రూమ్స్ లేకుండా చేశాం, కానీ మళ్ళీ చంద్రబాబు పాత రోజులు తెచ్చి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు అన్నారు.జగన్ ప్రభుత్వంలో అధిక ధరలు అన్నాడు, నాణ్యత కూడా లేదు అన్నారు, ఆడపిల్లల మంగళ సూత్రాలు తెంపుతాడు మీ ఆరోగ్యం గోవిందా అని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు -5లో

చెట్లకు రక్షణ కరవు

-వ్యాపార ప్రయోజనాలకు రోడ్ల పక్కనున్న వృక్షాలు నరికివేత

-ప్రేక్షక పాత్రలో మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర -రాజంపేట: పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అన్న సూక్తిని మరిచిపోయి వ్యాపార లావాదేవీలు కోసం రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను ఎవరి అనుమతులు లేకుండానే స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు నరికి వేస్తున్నారు. గతంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్ ఫాజులుల్ల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వివిధ కార్యకలా పాలపై రాజంపేటకు వచ్చే గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని రోడ్లకు ఇరువైపుల మొక్కలను నాటించారు. అవి పెరిగి పెద్దవి అవి ఎంతోమంది బాటసారులకు నీడను ఇస్తున్నాయి. అయితే కొంతమంది వ్యాపారులు డబ్బు సంపాదన లక్ష్యంగా పెట్టుకొని ఎవరి అనుమతులు లేకుండానే రాత్రి వేళల్లో పచ్చని చెట్లను నరికి వేస్తున్నారు. గత పది సంవత్సరాల క్రితం నాటిన మొక్కలు నేడు రాజంపేటలో ఎంతోమంది బాటసారులకు పచ్చదనాన్ని ఇస్తున్నాయి. గతంలో స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్నటువంటి భారీ వేపవృక్షాన్ని ఎవరికి తెలియకుండా రాత్రికి రాత్రి తొలగించేశారు. ఇదే కోవలోనే ఆంధ్ర బ్యాంకు పక్కన జియో స్మార్ట్ షాపుకు ఎదురుగా ఉన్నటువంటి చెట్టును నరికేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. రాజంపేట మున్సిపాలిటీలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ చెట్లు పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు మొద్దు నిద్ర వీడి పచ్చని చెట్లకు రక్షణ కల్పించాలని ప్రజానికం కోరుతున్నారు.

హెచ్చరికలతో సరి...చర్యలేవి?

ఆర్ అండ్ బీ స్థలంలో తొలగించని రేకులషెడ్లు

విశాలాంధ్ర-గాలివీడు: కోట్లు విలువచేసే ఆర్ అండ్ బీ స్థలం ఆక్రమణ దారుల చెరలో చిక్కుకుంది.చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్నారు.సర్వే నంబర్ 2266 లో దాదాపు 1.80 సెంట్లు ఆర్ అండ్ బీ స్థలంలో కొంత రోడ్డు విస్తరణ నిమిత్తం కేటాయించగా అందులో ఆక్రమణ దారులు దర్జాగా రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు.ఇదే క్రమంలో స్థానికుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఆర్ అండ్ బీ డీ.ఈ వెంకటసుబ్బయ్య రెండు పర్యాయా లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని హెచ్చరించారు. అయితేనేం రేకుల షెడ్లలో దుకాణాలను ప్రారంభిం చేందుకు రంగం సిద్ధమైంది. అధికారులు గత పదిహేను రోజుల క్రితం హెచ్చరికలు జారీ చేసినప్పటికీ కనీసం ఇప్పటి వరకు రేకుల షెడ్లు అక్కడి నుండి తొలగించకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఆక్రమణ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆక్రమనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మహిళ దారుణహత్య

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కాశినాయన మండలంలోని అటవీ ప్రాం తంలో ఒక మహిళ దారుణ హత్యకు గురైంది. కత్తెరగండ్ల గ్రామపంచాయతీ లోని చెన్నవరం, పాపిరెడ్డి పల్లి గ్రామాల మధ్య నున్న అటవీ ప్రాంతంలో దాదాపు 35 సంవత్సరాల వయస్సుగల మహిళను బండరాయితో మోది ఘోరంగా హత్య చేయడం జరిగింది. మృతురాలు చాపాడు మండలం ఖాదర్ పల్లి గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు మహిళ రేప్‌కు గురికాలేదని, హత్య మాత్రమే చేయబడిందని కడప జిల్లా ఇంచార్జి ఎస్ పి విద్యాసాగర్ నాయుడు తెలియచేశారు. నిందితుడితో వున్న ప్రేమ వ్యవహారం వల్లనే మహిళ నమ్మి ఇంటి నుంచి బయటకు రావడం జరిగిందని, నిందుతుడు పరారీలో వున్నాడని, అతనికి నేర చరిత్ర ఉందని ఇంచార్జ్ ఎస్ పి అన్నారు. కేసు ఇన్వెస్టిగేషన్ కు ఆటంకం కల్గకుండా ఉండేందుకు నిందుతుడి పేరు వెల్లడించడం లేదు అన్నారు. ఈఘాతుకానికి ఒక్కరే పాల్పడ్డారా లేక ఎంతమంది వున్నారు అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. త్వరలో పూర్తి వివరాలు తెలియచేస్తామన్నారు.

పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- కడప రూరల్ : పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల చొప్పున మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) కడప జిల్లా డిప్యూటీ సెక్రటరి పగడపూల మల్లికార్జున డిమాండ్ చేసారు. గురువారం నాడు స్థానిక 15వ డివిజన్ సచివాలయ అధికారికి వ్యక్తిగత అర్జీలు అందజేశారు. ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లే-అవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించాలని . రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాము, అపర్ణ నగర సహాయ కార్యదర్శి చైతన్య, గణేష్ అనిల్ మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

విశాలాంధ్ర - రాజంపేట: నెల్లూరు విక్రమ సింహ ఆర్టిసి రీజనల్ చైర్మన్ గా సన్నపురెడ్డి సురేష్ రెడ్డి గురువారం పదవీ బాధ్యతల స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని సురేష్ రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడు తూ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి బాధ్యత కలిగిన బిజెపి జాతీయ కిషన్ మోర్చా ఉపాధ్యక్షులుగా సేవలందిస్తూ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ గా ఎంపికవ్వడం హర్షనీయమని అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తొంబరపు సుబ్బ రాయుడు, రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలను మైదుకూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో టిడిపి నాయ కులు కార్యకర్తలు ఘనంగా పుట్టినరోజు నిర్వహించారు. మైదుకూరు టిడిపి కార్యాలయంలో టిడిపి నాయ కులు ఘనంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా మైదు కూరు పట్టణంలో కస్తూరిబా పాఠ శాల నందు స్వీట్ పంపిణీ అనంత రం అయ్యప్ప స్వామి భక్తులకు భోజన వసతి కల్పించారు. అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

కోదండరామ సన్నిధిలో రాష్ట్ర అధికారులు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లు తున్న ఒంటిమిట కోదండ రామున్ని ఏపీరాష్ట్ర ఎం ఏపీఎం ఎస్ సత్య ఏడిఏపిఎంఎస్ శరత్ గురువారం దర్శించుకున్నా రు. వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్ట తను ఆలయ ప్రధాన అర్చకులు వీణ రాఘవాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కడప డిఊఓ హరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆత్మహత్యయత్నాలపై విచారణ జరిపించాలి: సీపీఐ

విశాలాంధ్ర- కడప రూరల్ : కమలాపురం బాల యోగి గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం పరి పాటిగా సాగుతోందని అక్కడ పనిచేస్తున్న కొంతమంది టీచర్లు లెక్చరర్ మధ్య గొడవలే అక్కడ పనిచేస్తున్న సిబ్బంది రెండు వర్గాలుగా ఏర్పడి విద్యార్థులపై నేపాల్ వేస్తూ అక్కడున్న సిబ్బంది మధ్య ఉన్న భేదాభిప్రాయాలను పిల్లలపై చూపుతూ ఒక టీచర్ తో మాట్లాడితే మరొక టీచర్ పిల్లల్ని కొట్టడం జరుగు తుందని ఇవి భరించలేకనే అనేక మంది పిల్లలు ఆత్మహత్యాయ త్నానికి పాల్పడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ అన్నారు. గురువారం నాడు కమలాపురం బాలయ్య గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనల పైన ఆయన పరిశీలించారు. అక్కడ సమస్యలను ప్రిన్సిపాల్ తో మాట్లాడి తెలుసు కున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయుని రాళ్ల మధ్య రెండు వర్గాలు ఏర్పాటు చేసి విభేదాలకు సృష్టికి కారణం అవుతున్న పిజిటి ఫిజిక్స్ టీచర్ గా పని చేస్తున్న సుభద్రమ్మ ఇక్కడ జరుగుతున్న అనేక కారణాలకు కారణమని జిల్లాస్థాయి అధికారులు బంధువులు పార్ట్ టైం టీచర్లను కాంట్రాక్టు టీచర్లను బెదిరిస్తూ మర్యాదగా చెప్పిన మాట వినాలని అనేకమార్లు బెదిరింపులు ధరలకు పాల్పడిందని టీచర్ల మధ్య గొడవలు పెట్టి అందుకు పిల్లల్ని బలిపశువును చేయ డం కారణమ న్నారు గతంలో ఈమె పని చేసిన ప్రతి స్కూల్లో ఇలాంటి వాతావర ణమే నెలకొల్పు తుందని అందుకు గతంలో ఈమె పైన సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నా రని అయినా ఆమె తీరు మారలేదు అన్నారు. ఇప్పటి ప్రిన్సిపల్ తులసమ్మ సుభద్రమ్మను పిలిచే సాహసం చేయడం లేదంటే స్కూల్లో ఆమె ఎంత కీలక పాత్ర పోషిస్తుందో అర్థమవుతుందన్నా రు. ఇప్పటికీ పదుల సంఖ్యలో ఆత్మహత్య ప్రయత్నాలు జరిగిన గోప్యంగా ఉంచి విద్యార్థులపైనే నెపం నెట్టి టీసీలిచ్చి ఇండ్లకు పంపిస్తున్న వైనం ఇద్దరు పీడీ ల మధ్య చిచ్చు పెట్టడానికి కారణం సుభద్రమ్మ అక్కడి టీచర్లు స్కూల్ కాంపౌండ్ లోనే అంగళ్ళు పెట్టి వ్యాపారాలు చేస్తూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు అంటే ఎలా ఉందో అర్థం అవుతుందని అన్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఫిజిక్స్ టీచర్ సుభద్రమ్మను తక్షణమే సస్పెండ్ చేయాలి లేదంటే సిపిఐ తరపున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ కమలాపురం ఏరియా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు రాయప్పలు పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికులందరూ : ఏఐటీయూసీ

విశాలాంధ్ర- కడప రూరల్ : దేశంలో ప్రభు త్వరంగాలను కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టే క్రమంలో కేంద్రం తీసు కొస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 26న జరుగనున్న నిరసన ఆందోళన కార్యక్రమాలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రైల్వే గూడ్స్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కేసీ.బాదు ల్లా ఎస్ మహబూబ్ బాషా లు విజ్ఞప్తి చేశారు. గురువారం కడప రైల్వే స్టేషన్ ఆవరణలో గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) కార్యాల యంలో సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దేశంలో ప్రభుత్వ రంగంలో నవరత్నాలుగా పేరొందిన రైల్వేలు, ఎల్ఐసీ, విమానయానం, బీఎస్ఎన్ఎల్, తదితర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నిం చారు. దేశంలో వ్యవసాయ రంగంపై ఆధారపడిన 70 కోట్ల జనాభాపై వ్యవసాయ చట్టాల ద్వారా దాడి చేయ డాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. పోరాడి సాధించు కున్న అనేక కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు లేబర్ కోడ్ బిల్లులుగా మార్చి 40 కోట్ల కార్మిక కుటుంబాలను రోడ్డపాలు చేస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 26న దేశ వ్యాప్తంగా జరిగే నిరసన ఆందోళనలో రైల్వే గూడ్ సెట్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజా సమ్మెకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టాలని చూస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ హమాలీ యూనియన్ నాయకులు పాల్, చిన్న ఓబులేసు, శ్రీను, నాగేంద్ర ,గంగయ్య, సూరి, సుబ్బారాం, రంగనాయకులు, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

సిద్దవరంలో ఎన్‌పీసీఐ కార్యక్రమం

విశాలాంధ్ర- పెద్దమండ్యెం : మండలంలో సిద్దవరం పంచాయ తీలో గల పోస్టా ఆఫీస్ నందు పోస్టల్ శాఖ అధ్వర్యంల ో ప్రభుత్వం పంపిని చేసే యే పథకం అయినా నేరుగ దళారుల ప్రమేయం లేకుండ వారిఖతాలకు జమచేయ దానికి వీలుగా వుండే విధ గా చ్చూడాలని ప్రభుత్వం.ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో.భాగంగా సిద్దవరం శివపురం పంచాయతీలలో ఎవరికైనా పర్భుత్వ పథకాలు చేరకంగ ఉంటే వారికి వారి బ్యాంకు.అకౌంట్ లు సరిగ్గా ఒక దానికి ఒకటి జత కాలేదని అందుకు పోస్టల్ వారు ఈ కార్య క్రమం. చేశామని ఈ కార్య క్రమముకు ఏంచి స్పందన వచ్చిందని వారు తెలిపారు.

క్రైస్తవ సమాధులకు స్థలాల సేకరణ హర్షణీయం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : క్రైస్తవ సమాధు లకు స్థలాల సేక రణ కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు ఉత్తర్వులు జారీ చేయటం హర్షణీ యం అని జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూ షన్స్ చైర్మన్, టిడిపి నాయకులు పందిటి దేవిడ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞ తలు తెలి యజేస్తున్నా మన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేయలేని పని చంద్రబాబు చేశారన్నారు.

సచివాలయ సిబ్బందికి సమయపాలన తప్పనిసరి

విశాలాంధ్ర -అట్లూరు : సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో భాస్కర్ బాబు అన్నారు. గురువారం మండలంలోని తంబల గొంది కొండూరు, కుంభగిరి గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో సిబ్బందితో మాట్లాడుతూ సచివాల సిబ్బంది సమయపాలన తప్పని సరిగా పాటించాలని అదేవిధంగా సిబ్బంది సచివాలయం వచ్చినప్పుడు మరియు వెళ్ళిన పుడు బయోమెట్రిక్ మరియు అటెండెన్స్ రిజిస్టర్ లో సమయము రాయాలని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం హౌస్ హోల్డ్ మ్యాపింగ్, ఎన్పిసిఐ అకౌంట్ ఓపెనింగ్, సర్వే జియో టాకింగ్ సర్వేలపై సిబ్బందికి తగు సూచనలు సలహాలు తెలియజేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాల య అధికారులు నరసింహారెడ్డి, మనోజ్, సుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర- సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కొరకు దాతల విరాళాల సహాయం తో పనులు వేగవం తంగా చేపట్టడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వాహకుడు అతీకారి. సుబ్బరాయుడు తెలియజేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం కొరకు గ్రామవాసి రిటైర్డ్ లెక్చరర్ రాధాకృష్ణ కుటుంబీకులు నాలుగు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. అలాగే రేకుల షెడ్ నిర్మాణం కొరకు రిటైర్డ్ ఎమ్మార్వో పట్నం వెంకటసుబ్బయ్య ఒక్క లక్ష డెభై వేలు రూపాయలు విరాళం అంద జేశారని మరి కొంతమంది దాతలు ముందు కు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడా లని కోరారు. ఎంతో పురాతనమైన ఆలయా న్ని మరింత ఆకర్షణీంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకారం ఎంతో అవసరం అన్నారు. భక్తి భావం దైవచింతనతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.

పక్కాగృహాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం లోని 5 మండలాలు రైల్వేకోడూరు, ఓబుల వారిపల్లి,చిట్వేల్, పుల్లంపేట,పెనగలూరు మండలాలకు చెందిన ప్రజలు రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు కొత్తగా పక్కా గృహాలు కావలసిన వారు పిఎంఎవై 2.0 పథకం కింద సంబంధిత గ్రామ సచివాలయాల వద్దకు వెళ్ళి అక్కడ ఇంజనీరింగ్ అసిస్టెంట్ దగ్గర ఈ నెల 30 నవంబర్ 2024 శనివారం సాయంత్రం 5 గంటల లోపల ఆన్లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని హౌసింగ్ శాఖ సబ్ డివిజన్ డిఇఇ కలమల మురళీకృష్ణ కోరారు. తెల్లరేషన్ కార్డు,ఇంటి యజమాని ఆధార్ కార్డు నెంబరు, బ్యాంకు అకౌంట్ నెంబరు తదితర వాటిని నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఇఇ కోరారు.

ఘనంగా పుట్టా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చెన్నపల్లె సుబ్బారెడ్డి ఆధ్వ ర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బి.మఠం పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వ హించారు. కార్యకర్తలు, నాయకులు మధ్య భారీగా కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు సర్పంచ్ భర్త నారాయణ యాదవ్ సాంబశివరెడ్డి, పూజ, శివ యాదవ్, ముడమాల సర్పంచ్ భర్తవేమిరెడ్డి ముని రెడ్డి, సుధాకర్ యాదవ్, ధర్మ నాయుడు, ఎర్రంపల్లి చిన్న రవి, నల్లబోలు వీరయ్య, మస్తాన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నామంటూ మేఐహెల్ప్ యు ఫౌండేషన్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలం సున్నపు రాళ్ల పల్లి గ్రామం నందు తలారి సుబ్బ మ్మ (62) అనే మహి ళ అనారోగ్యం చేత మరణించగా అంత్య క్రియలు నిర్వహిం చేందుకు బంధువులు రాకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి మేమున్నామంటూ మై హెల్ప్ యు ఫౌండేషన్ ముందుకు వచ్చింది.సునపరాళ్లపల్లి గ్రామస్తుల సమాచారం మేరకు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావును సంప్రదిం చగా వారు వెంటనే స్పందించి గురువారం ఉదయం 9 గంటలకు స్మశాన వాటికలో సంప్రదాయ ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వె.సుమన్ బాబు,సురేష్, శ్రీరామ్,,శ్రీకాంత్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదల చిన ఎవరైనా దాతలు ఉంటే ఈ 82972 53484, 9182244 150. నెంబర్లను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

విశాలాంధ్ర - బద్వేలు : గోపవరం మండలం, రాచాయ పేట గ్రామ సచివాలయం ఈపిఆర్టిఓ హసీనా సుబ్బయ్య, విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధ, జ్యోతి ఈ రోజు నీమస్త్రం తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా నీ మాస్త్రం అంటే 200 లీటర్ల డ్రమ్ ఒకటి పెట్టుకొని 200లీటర్ల నీళ్లు, 20 లీటర్ల ఆవు మూత్రం, 2 కేజీ ల ఆవు పేడ, 5 కేజీ ల వేపాకు అన్ని కలిపి ఒక ఎకరాకు ముందుగా 2కేజీ ల నుండి 3కేజీ ల అవుపేడను తీసుకొని 200 లీటర్ ల నీటిలో కలపాలి అందులో 20 లీటర్ల అవుమూత్రం కలపాలి అందులో 5 కేజీ ల వేపాక యాలను దంచి నీటిలో వేయాలి, దీనిని ఉదయం సాయంత్రం కలపాలి, అలాగే కలిపి 48 గంటలు ఉంచి డ్రమ్ము పై కప్పి ఉంచాలి, అపుడు మనకు నీమస్త్రం తయారు అవుతుంది. దానిని ఎలాఉపయోగించాలి అంటే పంటలో పురుగు గుడ్డు దశలో ఉన్నప్పుడు నీమస్త్రం స్ప్రే చేస్తే ఆ తెగులు గుడ్డ దశలోనే పోయి పురుగు మందుల పిచికారీ అవసరం లేకుండా రైతులను పెట్టు బడి దిశగా తగ్గించే అవకాశం ఉంటుంది కాబట్టి మండలం లోని రైతులు ఈ విదంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకో గలరు అని వివరించారు, రాచాయపేట రైతు సేవా కేంద్రం నందు ఈవోపిఆర్డి హసీనా, పంచాయతీ కార్యదర్శి నిఖిత, మహిళ పోలీస్ మని, ఈ కార్యక్రమం లొ సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సరికొత్తగా రేషన్‌కార్డులు !

కూటమి ప్రభుత్వం యోచన- కొత్త జంటలకూ...

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైకాపా ఐదేళ్ల పాలనలో ఆహార భద్రతా చట్టానికి తూట్లు పొడి చింది. రేషన్ పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ప్రచార యావతో కార్డులపై పార్టీ రం గులు, జగన్ బొమ్మ ముద్రించి పంపిణీచేసింది. కూటమి ప్రభు త్వం వాటిని కొత్త డిజైన్లతో అందుబాటులోకి తీసు కురా నుంది. పౌరసరఫరాల శాఖ తాజా సమీక్షలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ మేరకు ప్రకటన చేశారు. అందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రేషన్ వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకా రం చుట్టింది. అర్హులందరికీ పోషక బియ్యం అంది స్తోంది. ఐరన్ లోపం నివారణకు ఆస్కారం కలుగు తోంది. కార్డులు ఆధునికంగా తయారుచేసి పేదలకు ఇవ్వాలన్న సంకల్పంతో ఉంది. జగన్ ప్రభుత్వం రేషన్‌కార్డులు అందజేయ డంలో అలసత్వం చేసింది. ఇదే తీరుగా ఆహార భద్రత చట్టం 2013 అమ లు మేరకు కార్డులు అం దించాల్సి ఉంది. గతంలో జగన్, వైఎస్ చిత్రాలతో కార్డులు ఉండ గావాటిని తొలగిం చనుంది.

కొత్త జంటలకూ: కొత్తగా పెళ్లయిన వారికి కార్డులు ఇవ్వాలన్న నిర్ణ యం అమలులో ఉండగా అర్హులైన అందరికీ వీటిని ఇవ్వనున్నారు. తల్లిదం డ్రుల నుంచి విడిపోయిన వారికి ఒంటరిగా ఉన్న వారికి కూడా దక్కనున్నాయి. క్యూఆర్ కోడ్‌తో పాటు కుటుంబ సభ్యుల చిత్రాలతో కూడిన కార్డులు అందించనున్నారు. కొత్త కార్డుల జారీ విషయంలో ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదని అధికారులు చెబుతున్నారు. ఉత్తర్వులు వచ్చిన తరువాత ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని వారు చెబుతున్నారు.

వర్షంరాకతో శనగ రైతుకు ఊరట

విశాలాంధ్ర-పులివెందుల: వర్షంరాకతో శనగ రైతుకు ఊరట లభించింది. ఇటీవల తుఫాను ప్రభావం వల్ల పదును వానలు కురిశాయి. దీనితో వర్షం కోసం ఎదురుచూస్తున్న రైత న్నకు కాస్త ఉపశమనం కలిగింది. ఈ ఏడాది కూడా రైతులు ప్రధాన పంటగా పప్పు శనగ సాగు చేశారు. రబీ సీజన్ లో పప్పు శనగ చేసుకునే రైతులకు ప్రభుత్వం రాయితీ విత్తన శనగలను అందించింది. సాగు ఆరంభంలోకురిసిన వర్షాలకు పొలాలు పదునయ్యాయి. దీంతో చాలా మంది రైతులు పప్పు శనగ విత్తనం ప్రారంభించారు. విత్తనం వేసి సుమారు నెల దాకా కావస్తోంది. విత్తు సమయములో కురిసిన వర్షాలు తదనంతరం మటుమాయమ య్యాయి. వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతన్నలు ఆందోళనకు గుర య్యారు. సాధారణంగా రెం డు మూడు దఫాలుగా పదును వర్షాలు వస్తే వాటికి తోడు మంచు తోడైతే శనగ పంట సులువుగా పండుతుంది. ఇదిలా ఉండగా కార్తీకమాసం రావడంతో రైతులు ఎన్నో ఆశలు నింపుకున్నారు. కార్తీక మాసం వర్షాలకు నెలవుగా రైతులు భావిస్తా రు. కార్తీక మాసం పూర్తవకముందే మధ్యలోనే వరు ణ దేవుడు కరుణించాడు. చినుకులు భూమి మీద రాలడంతో శనగ రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది వరకు కురిసిన వర్షాలు రైతులకు మేలు చేసే విధంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో వర్షాలు రావడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు కూడా ప్రకృతి కరుణించాలని శనగ రైతు గట్టెక్కాలని ఆశిద్దాం.

ఒక వైపు ఆనందం.. మరొకవైపు బాధాకరం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: రాయలసీమలోని కర్నూ లులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉన్నా రాయలసీమకు చెందిన వివిధ సంస్థల కార్యాలయాలను అమరావతికి తరలించడం బాధాక రంగా ఉందని ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూల్ లో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమన్నారు. 1937 నాటి శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని,హై కోర్టు ఈ రెండింటిలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చెయ్యాల్సి ఉందన్నారు. కానీ దురదృష్ట వశాత్తూ చంద్ర బాబు ముఖ్య మంత్రిగా,జగన్ ప్రతిపక్ష నాయ కుడుగా ఉన్నప్పుడే పై రెండు కూడా అమరావతిలోనే ఏర్పాటయ్యాయన్నారు. .రాయల సీమకు ఒక్కటి కూడా రాలేదని పేర్కొన్నారు. హైకోర్టు రాకపోయినా కనీసం హైకోర్టు బెంచ్ అయినా రాయలసీమ లోని కర్నూల్ లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయ మన్నారు. అనేక రాష్ట్రాలలో హైకోర్టు బెంచ్‌లు ఉన్నాయని, తమిళ నాడులో మదురై లో, కర్నాటకలో ధార్వాడ్ ,కలబుర్గ లో , మధ్యప్రదేశ్ లో గ్వాలియర్, ఇండోర్ లో, మహారాష్ట్ర లో నాగపూర్, ఔ రంగాబాద్ లో, ఉత్తర ప్రదేశ్ లో లక్నో లో,రాజస్థాన్ లో జైపూర్ లో, పశ్చిమ బెంగాల్ లో జల్పాయ్ గురి లో బెంచీలున్నాయని తెలిపారు. కొన్ని రాష్ట్రాలలో రెండు బెంచీలు కూడా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభు త్వం చిత్తశుద్ధితో కృషి చేస్తే రాయల సీమకు హైకోర్టు బెంచ్ తప్పక వస్తుందన్నారు. చిత్త శుద్ధి తో కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తోందని వెల్లడిం చారు. కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక వాడ నుండి సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని,కర్నూల్ నుండి లోకాయుక్త,జాతీయ మానవ హక్కుల కమీషన్, సిబిఐ కోర్టు,వక్ఫ్ ట్రిబ్యునల్, కార్యాలయాలను అమరావతికి తరలించా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు.

వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పేరం పల్లి గ్రామం తాతిరెడ్డిగారిపల్లె వద్ద నిర్మిత మైన శ్రీ వీరాంజనేయ స్వామి,శ్రీ వాయు లింగేశ్వర స్వామి,శ్రీ సాయిబాబా సమూహ దేవాలయాల ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగింది. తాతిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు,అయ్యప్ప స్వాములతో కలసి బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వ హించారు. అంబులం పూజ మహోత్సవం గురుస్వామి రామిరెడ్డి స్వామి మంత్రోచ్ఛారణ మధ్య అత్యంత వైభవంగా సాగింది.అరటి భోదెలతో అలంకరించిన అయ్యప్ప అంబులం ప్రత్యేక వేదికపై అయ్యప్ప,గణపతి, సుబ్ర మణ్య స్వాముల మూర్తులకు ప్రత్యేక పూజల ను నిర్వహించారు.పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన, అష్టోత్తర శతనామావలి జరిపారు.పదునెట్టాంబడికి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాముల చే కర్పూర హరతులను అందించారు. అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో ఆ ప్రాంతం భక్తి గీతాలతో మారు మ్రోగింది. స్వామి వారి 18 మెట్లకు పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి, గురు స్వామి భజన బృందం ఆధ్వర్యంలో స్వాములు శరణు ఘోష ల మధ్య భజనలు, కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు.చివరగా మాలదారులకు, గ్రామస్థులకు భిక్ష ఏర్పాటు చేశారు.

24న వన భోజన కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పద్మశాలీయ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తిక మాసం సందర్భంగా ఈ నెల 24న ఆదివారం చివరి కార్తిక మాసాన్ని పురస్కరించుకొని మద్రాసు రోడ్డు పద్మశాలి భవన్ కళ్యాణ మండపంలో కుల సంఘీయుల ఆధ్వర్యంలో శ్రీ భద్రావతి భావనారాయణస్వాముల వారి కళ్యాణోత్సవం అనంతరం వన భోజన కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అవ్వారు వెంకటసుబ్బయ్య మరియు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

రక్తదానం చేద్దాం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం యూనిట్-9, హాండ్స్ ఫర్ యు సంయుక్త ఆధ్వర్యంలో రక్తదానం అవగాహన కార్యక్ర మాన్ని గురువారం నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాస రావు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా చావు బతుకుల మధ్య ఉన్న వారికి ప్రాణం పోసేదమే నన్నారు. ఆరోగ్యవంతమైన యువకులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయ వచ్చని ఉద్బోధించారు. హ్యాండ్స్ ఫర్ యు ప్రతినిధి పి. సుబ్బారావు రక్తదానంపై అవగా హన కల్పించారు. తమ సంస్థ ద్వారా ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో 25,000 మంది వరకు రక్తదానం చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఇప్పటి వరకు 32 సార్లు రక్తదానం చేశానని చెప్పారు. విద్యార్థుల సందేహాలకు సమాధానా లు ఇచ్చారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వేడుకలు

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు నియోజక వర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు చొక్కం శివ మరియు గడ్డంవారిపల్లి టిడిపి నాయకులు భూమిరెడ్డి రమణ ఆధ్వర్యం లో మైదుకూరు కస్తూర్బా కళాశాలలో కేక్ కటింగ్ అనంతరం 300 మంది విద్యార్థినిలకు కేక్ మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనపాల జగన్, పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, మాజీ గ్రంథాలయం చైర్మన్ ఏ.పీ.రవీంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ పాశం మారుతి, ధనపాల యుగంధర్, రవి,యాపారాల చిన్న , కోన సుబ్బారావు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది.

గాయపడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలోని రేకలకుంట పంచాయతీ సమీపంలో జెడ్ కొత్తపల్లి టోలేట్ గేట్ వద్ద మైదుకూరు నుండి టూ వీలర్ బైక్ మీద వెళ్లిపోయిన పరమేశ్వర్ (23) తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లుగా బంధువులు తెలిపారు. తన పెదనాన్న నారాయణతో కలిసి తన సొంత పనిమీద టు వీలర్ బైక్ పై వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరగడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. అలాగే వెళ్లిపోయిన పరమేశ్వర్ (23) చికిత్స పొందుతూ మృతి చెందాడు. తన సొంత గ్రామానికి బి కోడూరు మండలం తుమ్మలపల్లె వస్తుండగా బద్వేల్ నుండి బొగ్గు లారీ మైదుకూరు వైపు తీస్తుండడంతో టు వీలర్ బైక్ పై వస్తున్న వారిని ఢీకొట్టడంతో నారాయణ అనే వ్యక్తి అక్కడికక్కడ మృతి చెందాడు. ఆయన అన్న కొడుకు పరమేశ్వరకు రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతినడంతో 108 సాయం ద్వారా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు కడప రిమ్స్ కు తరలించారు. రాత్రి సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా సమాచారం అందుకున్న బ్రహ్మంగారి మఠం ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం సొంత గ్రామానికి మృతదేహానికి తరలించారు. దీంతో గ్రామమంతా శోకసముద్రంలో మునిగారు. ఈ కార్యక్రమంలో మృతిని బంధువులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయాలు

విశాలాంధ్ర– నందలూరు : విజ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయా లని మండల విద్యాశాఖ అధికారి 1 ఎల్. నాగయ్య అన్నారు. 57వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయం నందు ముగింపు వేడుకలు గురువారం నాడు జరిగినవి. ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి వన్ ఎల్. నాగయ్య అధ్యక్షత వహించారు. ఎంఈఓ 2 సి ఆర్ అనంతకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించు కోవాలన్నారు. జ్ఞానము సమ పార్జన గావించాలని తెలిపారు. గ్రంథాలయాల్లో వివిధ పుస్తకాలు అందుబాటులో ఉంటాయని శాఖ గ్రంథాలయాధికారి రవిశంకర్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఎమ్మార్వో జయన్న, ఉపాధ్యాయులు లోకమాన్ సింగ్, కృపానందం, వెంకటసుబ్బయ్య, పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మద్యం షాపులు కళ కళ..బార్లు వెలవెల..

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రావడంతో బ్రాందీ షాపుల వ్యాపారం కళకళలాడుతుండగా...బార్ అండ్ రెస్టారెంట్లకు వ్యాపారం లేక వెలవెల పోతున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో బ్రాందీ షాపుల్లో బ్రాండెడ్ మద్యమం లభించేది. అతి తక్కువగా ఉండేది అప్పట్లో ధరలు ఎక్కువైనా బ్రాండెడ్ మద్యం తాగాలనుకున్న మద్యపాన ప్రియులు బార్ అండ్ రెస్టారెంట్లను ఆశ్రయించేవాళ్లు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి ప్రైవేట్ మద్యం షాపులలో అన్ని రకాల మద్యమం బ్రాండ్లను అమలులోకి తెచ్చాయి. దీంతో మద్యం కొనుగోలుదారులు బార్ల వైపు చూడడం మానేశారు. గతంలో బార్లలో క్వార్టర్ మద్యం బాటిల్‌పై గరిష్టంగా 100 రూపాయలు, ఫుల్ బాటిల్‌పై గరిష్టంగా 500 రూపాయలు అదనంగా అమ్మేవారు. ఇప్పుడు ప్రైవేట్ మద్యం షాపులలో ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే మద్యం లభిస్తుంది. వాస్తవంగా ప్రవేట్ షాపులకు ఎమ్మార్పీ కంటే 10.5 శాతం తక్కువ ధరకు మద్యం వస్తుంది. ఎమ్మార్పీ ధరలు ఉల్లంఘించి అమ్మితే జరిమానా షాప్ లైసెన్స్ రద్దు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీంతో ప్రైవేట్ మద్యం షాపులలో ఎంఆర్‌పికే మద్యం ప్రస్తుతం అమ్ముతున్నారు. బార్లు విషయానికొస్తే ఎంఆర్‌పి ప్రభుత్వం నుంచి మద్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ఎంఆర్‌పి ధరకు కొనుగోలు చేసి తమకు నచ్చిన రీతిలో ఆయా బార్లు సామర్థ్యాన్ని బట్టి ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చు మొన్నటి వరకు ఇలా అధిక ధరలు అమ్మి బార్లు బాగా దండుకున్నాయి. అయితే ఊహించని రీతిలో ఇప్పుడు ప్రైవేట్ మద్యం షాపులలో అన్ని రకాల బ్రాండ్ల మద్యం చల్లటి బీరు ఎమ్మార్పీకే లభిస్తుండడంతో బార్ల దానికి గండి పడింది అన్నమయ్య జిల్లాలో ఉన్న బార్లకు మద్యం నూతన పాలసీతో ఆదాయంలో గొంతులో ఎలక్కా య పడ్డది. ఈ ధరలను గమనిస్తే మద్యం షాపుల నుంచి కొన్ని రకాల బ్రాండెడ్ బీర్లు అడ్డదారిలో వెళ్తున్నాయని అనుమానాలు మద్యపాన ప్రియులు వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది జులై నెలాఖరు వరకు బారులకు లైసెన్స్‌లు ఉన్నాయి. అప్పటివరకు అమ్మకాలు ఎలా పెంచుకోవాలని బారుల యజమానులు మల్లా గుల్లాలు పడుతున్నారు. బారులకు నూతన మద్యం పాలసీలో ఎంఆర్‌పి కంటే తక్కువ ధరలకు ఇవ్వాలని పలుభారుల యజమానులు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా అన్ని రకాల మద్యం బ్రాండ్లు షాపుల్లో లభ్యం కావడంతో బార్లు మద్యం ప్రియులు రాక వెలవెల పోతున్నాయి.

నాగనాదేశ్వర దేవస్థానంలో పూజలు

విశాలాంధ్ర - ఖాజీపేట : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఖాజీపేట మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఖాజీపేట మండల పరిధి లోని పుల్లూరు పంచాయతీలో గల నాగనాదేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 60వ జన్మదిన వేడుకలను నాగనాదేశ్వర దేవస్థానం చైర్మన్ గంగవరం ఆదినారాయణ రెడ్డి (బాబు) నెల్లూరప్ప యాదవ్‌ల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఇటువంటి జన్మదినాలను మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని రాబోయే కాలంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పూజలు చేసినట్లు తెలిపారు. దేవస్థానం చైర్మన్ గంగవరం ఆదినారాయణ రెడ్డి, నెల్లూరప్ప యాదవ్‌లు మాట్లాడుతూ ఎప్పుడు మంత్రివర్గ విస్తరణ జరిగిన మంత్రివర్గంలో చోటు తగ్గించుకొని మొదటిసారిగా స్వయంగా పూజలు చేస్తారని స్వామిని మొక్కినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా నాగ నాదేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పిఏ ఆది నారాయణ, దాసరి శ్రీనివాసులు, నాగపట్నం రామసుబ్బయ్య, రమేష్ నాయుడు, బొర్రా సుబ్బారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె గంగాధర్, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమం కోసం కృషి

విశాలాంధ్ర-వేంపల్లి: గిరిజన సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని గిరిజన కార్పొరేషన్ డైరెక్టరు మేదర రవికుమార్ స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే గిరిజనులకు లాభం చేకూరిందన్నారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం కూడా గిరిజనులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నిల దొక్కుకునేందుకు శ్రమిస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తనకు గిరిజన కార్పోరేషన్ డైరెక్టరుగా పదవి కేటాయిం చడం మరింత బాధ్యత పెంచిందన్నారు. చాలా కాలంగా గిరిజనుల అభివృద్ధికి సహకరిస్తు వస్తున్నానన్నారు. చాలా ప్రాంతాలల్లో ఇప్పటికీ ఎంతో మంది గిరిజన కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. గిరిజన కుటుంబాల అభ్యున్నతిపై తాను అధ్యయనం ప్రారంభిం చానన్నారు. గిరిజనుల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానన్నారు. చంద్రబాబు కూడా తమ ఆశయాన్ని తుచ తప్పక నెరవేరుస్తారని తెలిపారు. గిరిజనుల అభివృద్ధితో పాటు టిడిపి కేడర్ మరింత పటిష్టపరచేందుకు తన వంతు సంపూర్ణ సహాయ సహకారా లను అందిస్తానన్నారు. అందివచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గిరిజన సంక్షేమం కోసం పాటుపడతానని మరోసారి స్పష్టంచేశారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి, సహచరులకు కృత జ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు రవికుమార్ వెల్లడించారు.

విద్యార్థులకు నాణ్యత మైన భోజనాన్ని అందించాలి

విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలని అన్నమయ్య జిల్లా ఉప విద్యాధికారి శివ ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజంపేట మండలంలోని ఆకేపాడు ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను, మరుగుదొడ్లను, వంటగదిని వారు పరిశీలించి, పరిశుభ్రతంగా ఉండే విధంగా చూడాలని హెడ్మాస్టర్ కు సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల అటెండెన్స్ లను, మధ్యాహ్న భోజన రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన చదువును ఉపాధ్యాయులు అందరూ కూడా సమన్వయంతో బోధించాలని తెలిపారు. విద్యార్థులకు మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని, విద్యార్థులను తమ కన్న బిడ్డల లాగా చూసుకోవాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి తప్పిదాలు జరిగిన సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని చిత్తూరు రోడ్డులోని డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యార్థులు, సిబ్బందికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హర్షలత, ఉప న్యాసకులు గుర్రప్ప, అసిస్టెంట్ మోటారు వెహికల్స్ ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్ ఎం. అజయ్ కుమార్, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుళ్లు కార్యక్రమాన్ని హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంవిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యత, డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం, భద్రత డ్రైవింగ్ నైపుణ్యాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రోడ్ల రకాలు, రోడ్ సిగ్నల్స్, హైవేస్‌లో డ్రైవింగ్ చేసేటపుడు రోడ్ సిగ్నేజ్‌ల వాడకం, హెల్మెట్ వాడకం, సీటు బెల్ట్ ధరించడం తప్పక ధరించాలన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే నష్టాలు, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్ ప్యాసింజర్లు, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి వాటిపై డిగ్రీ కళాశాల విద్యార్థులకు వివరించారు.

విద్యా శాఖలో అసంబద్ధ విధానాలకు స్వస్తి పలకాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పాఠశాలలో పని వేళలు పెంచడం శాస్త్రీయ విధానానికి, మనో విశ్లేషణ సిద్ధాంతానికి వ్యతిరేకమని ఎస్. టి. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామాంజనేయులు అన్నారు. ఎస్ టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో అగ్రస్థానంలో ఉన్న కేరళలో ఉదయం 9-10 నిమిషాల నుండి సాయంత్రం 3-00 గంటల వరకు కొన్ని పాఠశాలలు , 10-00 గంటల నుండి 4-00 గంటల వరకు, ఉన్నత పాఠశాలలో 7:30 నుండి 1-30 గంటల వరకు నిర్వహిస్తున్నారు. విరామ సమయాన్ని తీస్తే అన్ని పాఠశాల గరిష్ట పనివేళలు ఐదు గంటలు మాత్రమే. తమిళనాడులో ఉదయం 9-00 గంటల నుండి ఉదయం సాయంత్రం 4-10 వరకు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో పని వేళలు పెంచడానికి గల కారణం ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. పాఠశాల పని వేళలు ఎక్కువగా పెంచడం వల్ల విద్యార్థులు అలసిపోయి వారి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం పరిశీలించి పాత పని వేళలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ఈ సమావే సములో ఎస్ టి ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివా సులు జిల్లా కార్యదర్శి ఆలమూరు ప్రసాద్ బిచంద్రశేఖర్ ఎల్వీ రవిశంకర్ పాల్గొన్నారు.

.. ఏరులై పారుతోన్న మద్యం

(మొదటి పేజీ తరువాయి) అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ, చెప్పిన మాటలన్నీ మరిచిపోయాడా అని ప్రశ్నించారు. 99 రూపాయలకే మద్యం అన్నాడు,కానీ ఆ చీఫ్ లిక్కర్ మాత్రం దొరకడం లేదు అన్నారు.మీరిచ్చిన మాట ప్రకారం ధరలు ఎక్కడ తగ్గించారు? చెప్పాలని నిలదీశారు. జగన్ హయాంలో మందు తాగితే గోవిందా అన్నాడు, ఇప్పుడు మరి అదే మందు వారు కూడా విక్రయిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో అది విషం, ఇప్పుడు అదే మందు అమృతం అవుతుందా..? అన్నారు.ఇప్పుడు ఆడ బిడ్డల మెడలో తాళిబొట్టు తెగవా? దీనికి సమాధానం చెప్పాలన్నారు.మేము ఓడిపోవడానికి ప్రధాన కారణం మద్యం తాగే సోదరులే, వారితో ఓటు వేయించుకుని అధికారంలోకి వచ్చి ఇప్పుడు వారిని కూడా చంద్రబాబు నాయుడు మోసం చేశారన్నారు. చంద్రబాబు ఇచ్చే చీఫ్ లిక్కర్ 99కి అమ్మితే, అదే మందు కేరళలో 85కి ఇస్తున్నారు అని తెలిపారు. దానికి తోడు ఈ చీఫ్ లిక్కర్ నాణ్యమైనది కాదనేది నా అభిప్రాయం అని చెప్పారు. కొన్ని ఏళ్లు ఈ మద్యం తాగితే వారి ఆరోగ్యం తప్పకుండా చెడిపోతుంది అన్నారు. చివరికి మద్యం వ్యాపారులను కూడా మోసం చేసారు అని ఈ సందర్భంగా తెలిపారు. వారికి 20 శాతం మార్జిన్ అని చెప్పి ఇప్పుడు 9.5శాతం మార్జిన్ ఇస్తున్నాడు అన్నారు. అందర్నీ మోసం చేసి ప్రభుత్వ ఖజానా నింపుకుంటున్నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ప్రతి నెలా 5.5లక్షల టాక్స్ వ్యాపారులు కట్టాల్సి వస్తోంది,80 శాతం మందికి నష్టాలే వస్తున్నాయి అని తెలిపారు. దీంతో విచ్చలవిడిగా బెల్టు షాపులు వెలిశాయి,అధిక ధరలకు అమ్ముతున్నారు అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో బెల్టు షాపులు వెలిశాయి, మద్యం దుకాణాలు జగన్ ప్రభుత్వం కంటే విపరీతంగా పెంచారు అన్నారు.మంచినీరు ఒక గంట దొరికితే, మద్యం 24 గంటలు దొరుకుతుంది చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అన్నారు. సారా తాగితే ఐదారు గంటలు మైకం ఉంటుంది, నారా వారి మాటలు వింటే ఐదారు నెలలు మైకం ఉంటుంది అని ఎద్దేవా చేశారు. మీరిచ్చిన వాగ్దానం మేరకు అన్నీ బ్రాండ్స్ ధరలు తగ్గించాలి, చీఫ్ లిక్కర్ పక్కన పెట్టి నాణ్యమైన మద్యం ఇవ్వాలి అని అన్నారు.మా ప్రభుత్వంలో 47వేల బెల్టు షాపులు రద్దు చేస్తే మళ్ళీ వాటిని తెరిచి విచ్చలవిడిగా అమ్ముతున్నారు అన్నారు.

కాంతి ధర్మాలపై సివి రామన్ పరిశోధనలు అద్భుతం: జెవివి

విశాలాంధ్ర-పులివెందుల: నోబెల్ బహుమతి పొందిన భారతీయ భౌతికశాస్త్ర వేత్త సర్ సివి రామన్ కాంతి ధర్మాలపై చేసిన పరిశోధనలు అద్భుతమని జన విజ్ఞానవేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా కొనియాడారు. నవంబరు 21వ తేదీ ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతికశాస్త్రవేత్త ఎఫెక్టును కనుగొన్నారన్నా రు. 1930 డిసెంబరులో రామన్‌కు నోబెల్ బహుమతి లభించింద న్నారు. 1954లో భారత ప్రభుత్వం ఆయన్ను భారత రత్న పురస్కారంతో సత్కరించిందన్నారు.ఆయన పరిశోధన పత్రాన్ని ధ్రువీకరించిన రోజును ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. చంద్రశేఖర్ వెంకటరామన్ 1888 నవంబరు 7వ తేదీన తమిళనాడులోని తిరుచినాపల్లి సమీపంలోని అయ్యాన్ పెటాయ్ అనే గ్రామంలో జన్మించారన్నారు. సివి రామన్ చిన్నతనం నుంచి విజ్ఞానశాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవారని సనావుల్లా తెలిపారు. 12వ యేట మెట్రిక్యులేషన్ (ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించి) పూర్తి చేశారన్నారు. 1907లో ఎమ్మెస్సీ(ఫిజిక్స్) లో యూనివర్శిటీకి ప్రథముడిగా నిలిచారని వెల్లడించారు.తన 18వ యేటనే కాంతికి సంబంధించిన ధర్మాలపై ఆయన పరిశోధనా వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలాసాఫికల్ మేగజైన్‌లో ప్రచురితమైన విషయాన్ని వెల్లడించారు. ఆయనలోని పరిశోధనాభిరుచిని పరిశీలిం చిన అధ్యాపకులు ప్రోత్సహించి ఇంగ్లాం డు వెళ్లి పరిశోధన చేయనున్నారు. కానీ ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఒక వైద్యుడు ఆయన ఇంగ్లాండు వాతావరణానికి సరిపడదరని తేల్చడంతో ఆయన ఇంగ్లాండు ప్రయాణం విరమించుకున్నట్లు తెలిపారు. తనను అన్‌ఫిట్ అన్న ఆ డాక్టరుకు తానెంతో రుణపడి ఉన్నానని, తర్వాత రామన్ పేర్కొన్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెలే చదివి ఫైనాన్స్‌డిపార్ట్‌మెంటులో ఉద్యోగం కూడా చేశారని తెలిపారు. కావున సివి రామన్ పరిశోధనలు ఆచంద్ర తారార్కం ఉన్నంత వరకు నిలిచిపోతాయని తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

విశాలాంధ్ర - సంబేపల్లి : గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలనీ, రోజులో కనీసం రెండుగంటలు గ్రంథాలయమునకు వెళ్లి, గ్రంథ పఠనం చేసే అలవాటు విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందనీ, ఈనాడు గొప్ప గొప్ప పదవులలో, గొప్ప గొప్ప స్థానాలలో ఉన్నవారందరూ అలా ఎదిగినవారేననీ, కావున ప్రతి విద్యార్థి గ్రంథ పఠనమును ఒక వ్యసనంగా మార్చుకోవాలనీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సి.దిలీప్ కుమార్ అన్నారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదర్శ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... చిరిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ మంచి పుస్తకం కొనుక్కో..అని కందుకూరి వీరేశలింగం గారు చెప్పిన మాటలు మనకు పుస్తకం యొక్క విలువను తెలియజేస్తున్నాయని అన్నారు. అక్షరరూపు దాల్చిన సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక...అణా కాళోజి నారాయణ్ రావు గారి మాటల్లో అక్షరం యొక్క చదువు యొక్క గొప్పతనం మనకు అర్థమవుతున్నదని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం1968 లో జీ.ఓ.ద్వారా ఏర్పాటు చేసినప్పటినుండి గ్రంథాలయాలు ప్రజలకు విజ్ఞానాన్ని అందించడములో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని సంబేపల్లె గ్రంథాలయాధికారి రెడ్డి శేఖర్ అన్నారు. అక్షర సమాజం పుట్టినప్పటినుండి గ్రంథాలు జీవన వికాసానికి, సామాజిక పురోగతికి పాటుపడుతుంటే, గ్రంథాలయాలు ఆ లక్ష్యాలను మరింతగా విస్తరిస్తూ వివేకవంతమైన తరాలను అందించడములో కీలక పాత్రను పోషిస్తున్నాయని ఆయన అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భం గా ఏర్పాటు చేసిన పోటీలలో.. వక్తృత్వ పోటీలో బి.విశ్వానంద రెడ్డి, ఎస్. యశ్వంత్ రెడ్డి, డి.మంజుల బీ వ్యాసరచన పోటీలో కె.తేజ, ఎన్. యశ్వంత్ రెడ్డి, ఎస్.మదీహా బీ చిత్రలేఖనం పోటీలో ఎస్.రీమాన్, బి.మురళి, పి.తన్వీర్ ఆలీఖాన్ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారని ఆయన తెలియ జేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామం ఎర్ర చెరువు కట్టపై వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నుండి శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా జరిగింది. ఈ గ్రామోత్సవంలో వైఎస్ఆర్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామో త్స వంలో మహిళలు పెద్ద ఎత్తున దీపాలతో పాల్గొని అయ్య ప్ప స్వామి భజనలు చేసుకుంటూ నందలూరు రైల్వే కేంద్రంలోని వరసిద్ది వినాయక స్వామి ఆలయం వరకు ఊరేగింపు కొన సాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమన శంకర్ రెడ్డి, బాలాంజనేయులు, గుండు గోపాల్ రెడ్డి, ఎముక దుర్గయ్య, తోట శివశంకర్, గుండు మల్లికార్జున రెడ్డి,ఆకేపాటి రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్బు, అరిగె హరిబాబు,ఆనాల మధు యాదవ్, పాల్గొన్నారు.

.. విజయవంతం

(మొదటి పేజీ తరువాయి) కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలను విజవంతం చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా జరిగే ఈ ఉరుసు ఉత్సవాలు ఈ సంవత్సరం బ్రహ్మాండంగా జరిగాయన్నారు. ఈ ఉరుసు ఉత్సవాలను ఇంత విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసులు, రెవిన్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నా మన్నారు.ఆరవ తరగతి నుంచి ఉర్దూ పాఠ్య పుస్తకాలు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆ సమస్యను అంజుమన్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారన్నారు. మాధవి రెడ్డి వెంటనే ఆ సమస్యని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లి ఉర్దూ పాఠ్య పుస్తకాలు ఇప్పించారన్నారు. ఉర్దూ పాఠ్య పుస్తకాలు ఇప్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి కృతజ్ఞతలను తెలుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ టిడిపి ఇంచార్జీ ఆరిఫ్, సౌర్యకారుల సంఘం అధ్యక్షుడు అక్రమ్, తౌషిఫ్,జావీద్ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

విశాలాంధ్ర- సుండుపల్లె: గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు ప్రధానోపాధ్యాయులు జయన్న మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి పుస్తక పఠనం ద్వారా మేధాశక్తి పెంపొందించుకోవచ్చని మానవతా విలువలు కలిగించి పరిపూర్ణతను ప్రసాదిస్తుంది ఆ జ్ఞానముతో మనిషి మానసికంగా శక్తివంతుడు అవుతాడు పుస్తక పఠనం వలన మీలో మీరు ఎన్నో విజయాలు సాధించవచ్చు మీ జీవితాన్ని మార్చేసి మీకు ఎన్నో ప్రయోజనాలని అందించేదే చదువు కాబట్టిఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయద్దన్నారు.గ్రంథాల అధికారి రెడ్డి శేఖర్ మాట్లాడుతూ జీవితంలో మీరు ఉన్నత స్థానానికి చేరాలంటే మంచి ఆలోచనలతో ఒక గమ్యాన్ని ఏర్పరచుకోవడమే లక్ష్యం కావున నిరంతరం మీ శక్తి సామర్థ్యాలను పదును పెట్టుకుంటూ ఉంటే మీరు అన్నిట విజయం సాధిస్తారు కావున పుస్తక పఠనం అలవాటు చేసుకుని గ్రంథాలయాలకు వెళ్లి ఎన్నో రకాల పుస్తకాలని మీరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగ కోరారు వ్యాస రచన పోటీలు, చిత్రలేఖనం పోటీలలో విజేతలైన విద్యార్థులు బహుమతులు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో

జిల్లా ఆవశ్యకతపై చర్చించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ఖ్యాతిని పెంచుతూ.. గురువారం అసెంబ్లీలో మదనపల్లి జిల్లాగా ప్రకటించేందుకు ఆవశ్యకతను తెలియజేస్తూ మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ప్రసంగించారు. స్వాతంత్రానికి మునిపే రవీంద్రనాథ్ ఠాకూర్ మదనపల్లె బెసెంట్ హాల్ లో బెంగాలీ లో ఉన్న జాతీయ గీతాన్ని ఆంగ్లంలోకి అనువదించి ఆలపించిన గొప్ప గడ్డ మదనపల్లి ని, ఆసియా లోనే అతిపెద్ద టమోటో మార్కెట్ యార్డ్ ఉన్నటువంటి మదనపల్లి ను, మద్రాసు రాష్ట్రంలో రెండు జిల్లా కేంద్రంగా ఖ్యాతి గడించిన మదనపల్లెను జిల్లాగా ప్రకటించి మదనపల్లి ప్రాంత ప్రజల ఆత్మ గౌరవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు కాపాడాలని శాసనసభలో ప్రసంగించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టేందుకు నిధులను మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే షాజహాన్ భాషా అసెంబ్లీలో మాట్లాడిన అంశంపై సభాధ్యక్షుని హోదాలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఆసక్తిగా ఆలకించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-సుండుపల్లె: రాయచోటి సుండుపల్లె ప్రధాన రహదారిలోని రాచంవాండ్లపల్లె అటవీ ప్రాంతంలో ద్విచక్ర వాహనదారుడు మద్యం మత్తులో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనదారున్ని ఢీకొనడంతో కాలికి బలమైన గాయం తగలడంతో 108 వాహనం సహాయంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన మునిస్వామి కుమారుడు అజయ్ ద్విచక్ర వాహనంలో రాయచోటికి వెళుతుండగా రాయచోటి నుండి సుండుపల్లి కి వస్తున్న వాహనదారుడు బలంగా ఢీకొన్నంతో ప్రమాదం జరిగినట్లు స్థానికుల సమాచారం.

మిట్స్ లో సాఫ్ట్వేర్ లైఫ్ సైకిల్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగము వారు కళాశాల ఐఐఐసీ వారి ఆధ్వర్యంలో సాఫ్ట్వేర్ లైఫ్ సైకిల్ అంశంపై అతిథి ఉపన్యాసంను నిర్వహించినారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా శామీర్ ధర్మవరం, సిఈఓ, టెక్నోహబ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఒక సాఫ్ట్వేర్ అప్లికేషన్ ను డెవలప్ చేయడానికి ఉన్న దశలను మరియు వాటిలో వచ్చే సాంకేతిక లోపాలను సరిదిద్దడం ఎలా అనే అంశాన్ని వివరించారు. సాఫ్ట్వేర్ రంగం లో అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, బ్లాక్ చైన్ మొదలైన సాంకేతికతల గురించి విద్యార్థులకు తెలియజేసారు. తద్వారా, సంబంధిత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, పరిశ్రమకు ఉద్యోగ రీత్యా విజయం కోసం తమను తాము డెవలప్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రంగం నేడు అత్యంత డైనమిక్ మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఒకటిగా ఉందని, పరిశ్రమలో రూపొందిస్తున్న ప్రస్తుత మార్కెట్ ట్రెండ్ల వృద్ధి కి సంబంధించిన కీలక రంగాలు, డిమాండ్లో నైపుణ్యాలు మరియు కెరీర్ అభివృద్ధికి సంబంధించిన చిక్కులను ఆయన హైలైట్ చేయడం జరిగింది. విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే సరిపోవని, విభిన్న వాతావరణాలలో సహకారానికి అవసరమైన కమ్యూనికేషన్, అనుకూలత మరియు జట్టుకృషి వంటి సాఫ్ట్ స్కిల్స్కు ఎక్కువ ప్రాధాన్యత ను ఇవ్వాలని ఆయన అన్నారు. ఐటీ సెక్టార్లో ఉద్యోగం ఎలా పొందాలో, మంచి ఉద్యోగం రావాలంటే ఎలాంటి క్వాలిటీస్ కావాలో విద్యార్థులకు వివరించారు. కార్యకమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ , విభాగాధిపతి డాక్టర్ పద్మ , కో-ఆర్డినేటర్ షాయిజ్ అహమ్మద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో రైతాంగ సమస్యలు చర్చించకపోవడం దుర్మార్గం

26న కలెక్టరేట్ వద్ద మహాధర్నా విజయవంతం చేద్దాం
కరపత్రాలు విడుదల చేసిన కార్మిక, రైతు సంఘాల నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లె: అసెంబ్లీ సమావేశాల్లో కార్మిక, రైతాంగ సమస్యలు చర్చించకపోవడం దుర్మార్గమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసనగా ఈనెల 26న కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న కలెక్టరేట్ వద్ద మహాధర్నా విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఎల్ నర్సింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణప్ప, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి తెలిపారు . 26న మహాధర్నా విజయవంతం చేద్దామని గురువారం టమోటా మార్కెట్ యార్డులో కరపత్రాలు కార్మిక, రైతు సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో జరిగిన కార్మిక, రైతాంగ , ప్రజా పోరాటాలకు మద్దతుగా నిలిచిన నాటి ప్రతిపక్ష నాయకులు నేడు అధికారంలో ఉండి అసెంబ్లీ సమావేశాలలో కార్మిక రైతాంగ సమస్యలపై చర్చించకపోవడం దుర్మార్గమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలోకి వచ్చాక మరోలా కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిదులు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీ , ఆశా, మున్సిపల్ వర్కర్స్ ఆందోళనకు నాడు మద్దతు నిలిచిన నేటి కూటమి ప్రజా ప్రతినిధులు అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి ఐదు మాసాలు నిండినా ఎందుకు సమస్యలపై నోరు మెదపడం లేదని వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో వ్యవసాయానికి గిట్టుబాటు ధరలు లేక లక్ష లాదిమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆత్మహత్యలు నివారించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు.డాక్టర్ స్వామినాథన్ సిఫార్సు ప్రకారం సిం2౦50% సూత్రాన్ని అమలు చేయడంలేదని ఆరోపించారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు 10వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు , ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీలకు కూలి రేట్లు పెంచుతూ జీవో విడుదల చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, దేవా, నరసింహ, అయూబ్, ఆంజినేయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బి కొత్తకోటలో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

అక్రమణదారుల బెదిరింపులకి తలవంచని కమిషనర్ పల్లవి - హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

విశాలాంధ్ర-బి. కొత్తకోట: గత ఎన్నో సంవత్సరాలుగా బి కొత్తకోట పట్టణంలో ఆక్రమణ కట్టడాలు రోడ్డుపైకి వచ్చి కట్టడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయంగా కలిగిస్తుంది గ్రామపంచాయతీ నుండి నగర పంచాయతీ హోదా వచ్చిన ఆక్రమణ కట్టడాల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు రాను రాను జనాభా పెరుగుదల పట్టణ విస్తరణ వేగంగా జరగడంతో దీనికి తోడు పట్టణంలో పాఠశాలలు ఎక్కువగా ఉండటంతో నిత్యం విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో బి కొత్తకోటకు వివిధ పాఠశాలలకు వస్తున్నారు. ఉదయం సాయంత్రం ఉన్న రోడ్ల పైన వాహనాలు ద్విచక్ర వాహనాలు ఉంచడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తుంది. ఎంతమంది అధికారులు వచ్చిన ఎన్ని ప్రభుత్వాలు మారినా అక్రమదారుల మాటలకు తలవంచి ఆక్రమణ కట్టడాల జోలికి వెళ్లలేదు నగర పంచాయతీగా ఏర్పడిన ముగ్గురు కమిషనర్లు వచ్చి బదిలీ అయ్యారు. వారు కూడా ఆక్రమణ కట్టడాల జోలికి వెళ్లలేదు. ప్రభుత్వ మారడంతో కొత్త కమిషనర్ గా పల్లవి చార్జ్ తీసుకోవడం ట్రాఫిక్ ని చూసి ఆమె ఉన్నత అధికారులకు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లి ఎలాగైనా అక్రమ కట్టడాలు తొలగిస్తే తప్ప ట్రాఫిక్ తొలగదలని వారికి విన్నవించి వారి నుండి సానుకూలం రావడంతో తొలిత అక్రమదారులకు నోటీసులిచ్చి వెంటనే అక్రమ కట్టడాలు తొలగించాలని ఆదేశించారు. ఆమె మాటలు పట్టించుకోని ఆక్రమణదారులు యధావిదంగా ఉండడంతో ఉన్నత అధికారులతో చర్చించి బుధవారం నుండి జెసిబిల ద్వారా ఆక్రమణ కట్టడ లు తొలగించడానికి రంగం లోకి దిగారు స్థానిక సీఐ రాజారెడ్డిభారీ పోలీసుబందోబస్తు కల్పించడంతో ఎన్నో సంవత్సరాలగా పేరకపోయినా అక్రమ కట్టడాలను తొలగిస్తున్నారు. అక్రమ కట్టడ దారుల నుండి ఎన్నో బెదిరింపులు వచ్చిన భయపడకుండా ధైర్యంగా కట్టడాలు తొలగించడంతో పట్టణ ప్రజలు కమిషనర్ను అభినంది స్తున్నారు. జ్యోతి చౌక్ బెంగళూరు రోడ్ పిటిఎం రోడ్ రంగసముద్రం రోడ్ మెయిన్ బజార్ దిగువ బస్టాండ్ వరకు ఆక్రమాలు తొలగించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ ఆనుకొని ఉన్న బంకులను కూడా తొలగించారు. దీంతో పట్టణ విస్తీర్ణతోపాటు ట్రాఫిక్ తగ్గుతుందని పలువురు పట్టణ వాసులుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

డిసెంబర్ 8న నీటిసంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని పింఛ ప్రాజెక్టుతో పాటు నాలుగు చెరువులకు నీటి సంఘం ఎన్నికలు జరగనున్నట్లు ఇరిగేషన్ ఇంజనీర్ బి నాగేంద్ర నాయకుల ప్రకటనలో తెలిపారు,చెరువులు మరియు ప్రాజెక్టుకు నీటి సంఘం ఎన్నికలు డిసెంబర్ 8 న ఆదినారాయణ రెడ్డి ప్రాజెక్ట్,కృష్ణారెడ్డి చెరువు,గూనేటి వాగు, చెరువు,ఊట చెరువు, నారాయణరెడ్డి చెరువులకు డిసెంబర్ 5వ తేదీ అధికారిక ప్రకటన వెలబడుతుందని 8వ తేదీ ఎన్నికలు జరుగుతాయి అన్నారు.

బస్టాండ్ ఆవరణంలో ఆకతాయిల ఆగడాలను అరికట్టండి

ఎస్ఐకి డిబిఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర- పీలేరు : స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణంలో ఆకతాయిల ఆగడాలు పెచ్చు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టే చర్యలు తీసుకోవాలని దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఎస్ఐ లోకేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బద్దె భాను ప్రకాష్ పీలేరు పట్టణంలో ఆకతాయిల ఆగడాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థినిలు కళాశాల దగ్గర నుంచి బస్టాండ్ వరకు వెళ్లాలంటే తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భయంతో వెళ్లాశివస్తుందని అన్నారు.విద్యార్థుల వెంట పడి చాలా ఇబ్బంది పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని పోలీస్ అధికారులను తక్షణమే తెలపడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బస్టాండ్ లో ప్రతి రోజు ఉదయం :7 30 నుంచి10 :30 వరకు అదేవిధంగా సాయంకాలం 7:00 వరకు పోలీసు నిఘా ను ఏర్పాటు చేస్తే విద్యార్థినులకు ఆకతాయిల బారినుండి రక్షించే వారవుతారని తెలిపారు. స్పందించిన ఎస్ ఐ, ఆకతాయిల ఆగడాలను అరికట్టుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పిల్లలకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా గురువారం నాడు వైఎంఆర్ కాలనీలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం వార్డ్ హెల్త్ సెక్రటరీ జ్యోతి 30మందికి ఆర్యగ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ టీచర్ కాశీం మరియు ఉపాధ్యాయులు, సిఓఎంవి సుబ్బారెడ్డి, ఆశాలు పుష్పకుమారి, మల్లీశ్వరి, విధ్యార్థులు పాల్గొన్నారు.

అవ్వా, మనవడిపై దాడి

విశాలాంధ్ర- మదనపల్లె : రోడ్డు కడ్డంగా ఉన్న రాళ్ళను తొలగించమన్నందుకు అవ్వ, మనవడిపై ముగ్గురు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ సంఘటన గురువారం మదనపల్లి మండలంలో జరిగింది. బాధితుల కథనం మేరకు అంకిశెట్టిపల్లి పంచాయతీ మునగమాకుల పల్లెకు చెందిన వెంకటేశ్వర్ తన ఇంటి వద్ద రోడ్డు ను ఆక్రమించుకొని రాళ్లను అడ్డుగా పెట్టాడు. ఇదే ప్రాంతంలో నివాసమున్న పి. శ్రీనివాసులు కుమారుడు పి. బాలకృష్ణ కారును నిర్వహించుకుంటూ జీవనం చేసేవాడు. బుధవారం రాత్రి ఇంటికి వెళ్తున్న సమయంలో కారుకు రాళ్ళు తగిలించారన్న నెపంతో గురువారం ఘర్షణకు దిగారు. రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టడంతో తన వాహనం ఎలా వెళ్లాలని వాళ్లను నిలదీయడంతో, తమరాళ్లు తగిలించడమే కాకుండా మా పైనే తిరగబడతావా అంటూ ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. వెంకటేశ్వర, శివరామ్, రత్నమ్మ లు కలిసి బాలకృష్ణ(23) ను కిందపడేసి కొడుతుండగా అవ్వ గంగులమ్మ(60) అడ్డుకోబోగా ఆమెను కూడా కిందపడేసి తీవ్రంగా కొట్టారు. స్థానికులు అడ్డుకొని బాధితులని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు తాలూక పోలీసులు విచారణ చేస్తున్నారు.

మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి పిహెచ్‌డి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న గుత్తి నాగ శ్వేతా కు కర్నాటక రాష్ట్రము లోని బెళగావి లోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డీ పట్టా లభించింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇంప్లిమెంటేషన్ అఫ్ ఎలిప్టిక్ కర్వ్ క్రిప్టోగ్రఫీ ఉసింగ్ ఫీల్డ్ ప్రోగ్రామబుల్ గేట్ అర్రే చేసిన పరిశోధనను గాను డాక్టరేట్ ను అందించినట్లు ఆయన అన్నారు. గుత్తి నాగ శ్వేతా ను కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

ఝురికొన ప్రాజెక్ట్ నుండి తాగునీరు అందివ్వాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు నియోజవర్గం కె.వి పల్లి మండలంలో ఉన్న ఝురి కోన ప్రాజెక్టు నుండి పీలేరు నియోజవర్గ ప్రజలకు తాగునీరు అందివ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో నియోజవర్గ ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజును కోరారు. 2012 వ సంవత్సరంలో పీలేరు నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 100 కోట్లతో నియోజక వర్గంలోని కలికిరి, కలకడ, కెవిపల్లి ప్రజలకు త్రాగునీరు అందించడానికి ఝురి కోన ప్రాజెక్టు నిర్మించడం జరిగిందన్నారు. ఝురికోన ప్రాజెక్టు ద్వారా మూడు మండలాల ప్రజలకు గతంలో 2012 నుండి 2019 వరకు త్రాగునీరు సమస్య లేకుండా 455గ్రామాలు, పల్లెలకు అందించడం జరిగిందని 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత తాగునీరు అందించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతగాని తనంతో ప్రాజెక్టును నిరుపయోగంగా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో 100 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని ఇప్పుడు నాలుగు కోట్లు ఖర్చు పెడితే లక్ష మందికి పైగా త్రాగునీరు అందివ్వడం జరుగుతుందని అంచేత,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాబోయే వేసవికాలం ను దృష్టిలో ఉంచుకొని నాలుగు కోట్ల రూపాయలతో ప్రాజెక్టు పనులు చేపట్టి సంబంధిత అధికారులకు బాధ్యతలిచ్చి కలికిరి కలకడ కె వి పల్లి మండల వాసులకు త్రాగునీరు అందించాలని కోరారు. ఈనెల 11 నుండి 22వ తేదీ వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రెండుసార్లు పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికు అసెంబ్లీలో మాట్లాడడానికి అవకాశం రావడంతో నియోజవర్గం సమస్యలపై తాగునీరు, సాగునీరు అందివ్వాలని కోరుతూ అడవి పల్లి ప్రాజెక్టు, ఝురికోన ప్రాజెక్టుపై మాట్లాడడం, నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాల పనివేళల

పెంపు ఉత్తర్వులను ఉపసంహరించాలి

విశాలాంధ్ర-రామసముద్రం: ఉన్నత పాఠశాలల్లో పనివేళల పెంపు నిర్ణయ ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించాలని చెంబకూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెంబకూరు ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నినాదాలు చేస్తూ తమ నిరసన తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలను కొనసాగించడం సబబు కాదని తెలిపారు. విద్యార్థులు పాఠశాల నుంచి 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇంటికి చేరుకోవాల్సి ఉన్నందున ఈ ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. గతంలో ఉన్నట్లే సమయపాలన పాటించాలని తెలిపారు. అధికారులు విద్యార్థుల , వారి తల్లిదండ్రుల మనోభావాలను అర్థం చేసుకొని పనివేళల పెంపు ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవి ప్రకాష్ ,సయ్యద్ బేగ్ వెంకటాచలపతి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

రిలే నిరాహార దీక్షలో వాల్మీకి నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లె: వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ వాల్మీకి సంఘ నేతలు రిలే నిరాహార దీక్షలకు దిగారు. గురువారం వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి మదనపల్లె పట్టణం చిత్తూరు బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షకు పూనుకుంది. ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలలో వాల్మీకి, బోయల ఎస్టీ బిల్లును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ లోకి చేర్చి సంపూర్ణ న్యాయం జరిగేంతవరకు దీక్షను విరమించబోమని హెచ్చరించారు. ఈ రిలే దీక్షల్లో వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు, రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర నేతలు మేకల విజయ్ మోహన్, పూలకుంట్ల హరి బాబు, టేకుపల్లి శ్రీనివాసులు, విష్ణు, పొట్ల నరసింహులు, బొగ్గిటి మధు, చెన్నం రమణ, రాజా, బొంగువారిపల్లి కమలాకర్, అంబులెన్స్ సూరి పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు,సాధారణ నిధులు

జమ, ఖర్చుల నిధులు తెలపండి: సర్పంచ్

విశాలాంధ్ర- పీలేరు : 15వ ఆర్థిక సంఘం నిధులు,సాధారణ నిధులు జమ, ఖర్చుల నిధులు తెలపలని సర్పంచ్ హబీబ్ బాషా, వార్డు సభ్యులు పీలేరు పంచాయతీ ఈఓ ను కోరారు. సర్పంచ్ ఛాంబర్లో, సర్పంచ్, వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హబీబ్ బాషా మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ మాసం నుండి నేటివరకు 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు సాధారణ నిధులు జమ, ఖర్చుల వివరములు దేనిదేనికి ఖర్చు పెట్టినారనే వాటియొక్క నకలు మరియు ఇప్పటివరకు ఎన్ని భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసినారో వాటి యొక్క నకలు వారి పేరు, అడ్రస్సు,ఫోన్ నెంబరు, బిల్డింగ్ అప్రూవల్ల ఫ్రీ రశీదు చలాను, సిబ్బంది తొలగించుటకు గల కారణములు, గతంలో ప్లాంటు సిబ్బంది జీతములు చెల్లించక పోవుటకు గల కారణములు, సిబ్బందికి నూనెలు, సోపులు చెల్లించక పోవడానికి గల కారణములు,ఇంటి పన్నుల ప్రస్తుత సంవత్సరము డిమాండ్ మరియు అరియర్ క్యాష్ బుక్, మినిట్స్, పారిశుధ్య మరియు మంచినీటి సరఫరా టెండర్ల వివరములు మరియు వారు సరఫరా చేసిన పరికరములు వివరములు వాటియొక్క రిజిష్టరు నకలు, వర్కర్స్ యొక్క రెండు నెలల జీతము, యునిఫారం చెల్లింపులు, ఇపియఫ్ చెల్లింపులు మొదలగు వివరములను ఎందుకు చెల్లించలేదో వివరములు తెలపాలని కోరారు. వివరములు అన్ని సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ కు పై తెలిపిన నకల్లను ఎంత తొందరగా సమర్పించితే అంత తొందరగా గ్రామ పంచాయతి సాధారణ సమావేశము యొక్క తేదిని తెలుపుతామని వారు చెప్పారు. "పీలేరు అభివృద్ధికి ఆటంకము కాదు, పీలేరు అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ శ్రీనాధ రెడ్డి,విక్టరీ వెంకటరమణ రెడ్డి, నాగ భూషన,నాగరాజ్ నాయక్, అభిద్,కాలేషా, మల్లికార్జున రెడ్డి ఉదయ్ కుమార్,పిక్క రమణ పాల్గొన్నారు.

అభివృద్ధికి తోడ్పాటునందించండి

వడ్డీ లేకుండా చెల్లింపునకు అవకాశం

: కమీషనర్ శేషఫణి



విశాలాంధ్ర-యర్రగుంట్ల : 2024-25 రెండవ ఆర్థిక సంవత్సర మునకు సంబందించి ఇంటి పన్నులు వడ్డీ లేకుండా చెల్లించుటకు డిసెంబర్ 31 వరకు గడువు ఉందని ఈ అవకాశాన్ని నగర పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమీష నర్ శేషఫణి కోరారు. ఇంటి, ఖాళీ జాగా, నీటి పన్నులను తక్షణమే చెల్లించి పట్టణాభివృద్ధికి తమవంతు తోడ్పాటునందించాలని ఆయన కోరారు. సకాలంలో పన్నులు చెల్లించని ఎడల నీటి కుళాయి కనెక్షన్ తొలగించి చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందని శేషఫణి సూచించారు. పన్నుల వసూళ్లకు వచ్చే సిబ్బందికి సహకరించడం ద్వారా తమ ఇంటి, నీటి, ఖాళీ జాగా పన్నులను చెల్లించాలని కోరారు. కార్యాలయం వద్ద కౌంటర్ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చునని ఆయన సూచించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజులు కూడా సకాలంలో చెల్లించి తమవంతు సహకరించాలని ఆయన కోరారు. వడ్డీ మాఫీ వెసులుబాటును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని పురవాసులు వినియోగించుకొని వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించి పట్టణ అభివృద్ధికి తమ తోడ్పాటునందించాలని ఆయన వినతి చేశారు.

రాజ్యాంగ దినోత్సవంపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవంపై గురువారం అవగా హన కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో హిస్టరీ అధ్యాపకులు బి గంగాధర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పడక ముందు ఉన్న రెగ్యులేటింగ్ చట్టం, భారత ప్రభుత్వ చట్టం వింటే మార్లే సంస్కరణలు, సిపాయిలు తిరుగుబాటు వంటి ఎన్నో చట్టాలు గురించి పిల్లలకు వివరిస్తూ, అదేవిధంగా ప్రస్తుతం రాజ్యాంగం లో ఉన్నటువంటి నిబంధనల గురించి షెడ్యూల్స్ గురించి హక్కుల మరియు విధులు గురించి విద్యార్థులకు తెలియ జేశారు. డాక్టర్ సి మల్లేశ్వరమ్మ, ఎన్ ఎస్ ఎస్ పి ఓ మాట్లాడుతూ రాజ్యాంగం రచన కోసం వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ముఖ్యమైన విషయాలను సేకరించి రాజ్యాంగాన్ని తయారు చేశారని, మన రాజ్యాం గంలో ఉన్నటువంటి అధికారాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి, పి మాధవరావు ఎన్ఎస్ఎస్ వాలంటరీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులపై టోల్‌టాక్స్ సరికాదు

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో గ్రామీణ రహదారు లపై జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి టోల్టాక్స్ వసూలు చేస్తామని చంద్రబాబు అసెంబ్లీ వేదికగా ప్రకటిం చడం ఉపసంహరిం చు కోకపోతే ఉద్యమం తప్పదని గురువా రం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై గుంతలు పూడ్చడానికి టోల్టాక్స్ విధించాలను కోవడం, పైలెట్ ప్రాజెక్టుగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అమలు చేయాలనుకోవడం 'విజనరీ' అనిపించు కోదని ఎద్దేవా చేశారు. ఈ నిర్ణయం పూర్తిగా ప్రైవేటీకరణకు దారులు వేస్తున్నట్లుగా ఉందని విమర్శిం చారు. రహదారుల మరమ్మతులకు కూడా గ్రామీణ ప్రజల నుండి పన్నుల పేర వసూలు చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఏపీలో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే రోడ్లను బాగు చేస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారని, అధికారం చేపట్టాక రహదారుల గుంత లు పూడ్చడానికి నిధులు లేవని చెప్పడం విచారకరమ న్నారు. ఇది ముమ్మాటికీ ప్రజల కిచ్చిన మాట తప్పడమే నన్నా రు. ఇప్పటికే విపరీత పన్నుల భారాలతో సతమత మవుతున్న ప్రజలపై మరో గుదిబండ మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవ్వడం తగదన్నారు. జాతీయ రహదారులపై టోల్టాక్స్ వసూలు చేయటాన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ ప్రాంత రహదారులపై టోల్ గేట్లు ఏర్పాటు చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

అంతేకాక ప్రైవేటు ఏజెన్సీలతో రోడ్ల నిర్వహణ చేపట్టాల నుకోవడాన్ని నిరసించారు. తక్షణమే రాష్ట్ర రహదారులపై టోల్ టాక్స్ విధింపు, రోడ్ల నిర్వహణ బాధ్యతను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే నిర్ణయాన్ని విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంపద సృష్టికి అనువైన మార్గాలు అన్వేషించాలేగాని... ప్రతి సమస్యకు ప్రైవేటీకర ణ, ప్రజలపై పన్నుల భారాలు మోపడం పరిష్కారం కాదని హితవు పలికారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి కేసీ బాదుల్లా పాల్గొన్నారు.

మిడ్‌డేమీల్స్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలి మధ్యాహ్న భోజన కార్మికుల ను విధుల్లోకి తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతా మని ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన ఎల్.నాగ సుబ్బారెడ్డి హెచ్చరించారు. గురువారం ఏపీ మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని రాజకీయ వేధింపులు ఆపాలని కడప డీఈవో ఆఫీసులో ఏడి మునీర్ ఖాన్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము, వారి నాయకులు కలిసి నిరుద్యోగు లైన మధ్యాహ్న భోజన కార్మికులపై రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చి భయబ్రాంతులకు గురి-చేసి అకారణంగా తొలగించడం జరిగిందన్నారు. గత 22 సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి బిల్లులు వచ్చిన రాక పోయినా 6 నెలలకు ఒకసారి వచ్చిన కూడా మధ్యాహ్న భోజన కార్మికులు మాత్రము పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వేడి వేడిగా వండి వడ్డిస్తున్నారు. పేద, బడుగు బలహీనుల పిల్లలను మా పిల్లలుగా భావించి వారికి ఎటువంటి అసౌకర్యము లేకుండా వడ్డిస్తూ వచ్చా ము. అయిన ఎప్పుడూ లేని విధముగా కూటమి ప్రభుత్వం మమ్ములను చెదిరించి కొంత మంది చేత భలవంతంగా రాజు నామ చేయించడం జరి గింది, మరికొంత మందిని ఇంకా తొలగించాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే నిరుద్యోగుల పై రాజకీయ వేధింపులు ఆపాలని మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఇతర కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ కడప జిల్లా గౌరవ అధ్యక్షులు చాంద్ బాషా, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే. మద్దిలేటి, ఏపీ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా నాయకులు కామాక్షమ్మ, యస్.హాజీవల్లి, వి.మౌహన్, హుస్సేనీ, యస్.కమాల్, ఉమాదేవి, జయలక్ష్మి, రాములమ్మ, సుబాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట కోదండరామున్ని దర్శించుకున్న కడప డిఎస్‌పి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండరామస్వామిని గురువారం కడప డిఎస్ పి వెంకటేశ్వర్లు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికా రు బాలాలయంలోని సీతారామ లక్ష్మణుల విగ్రహాలకుప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాల యం ప్రాంగణంలో సేద తీరిన ఆయన కు ఆలయ అర్చకులు వీణ రాఘవా చారి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సిఐ కృష్ణంరాజు నాయక్ ఎస్సై శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కలను సాకారం చేసుకోవాలి

విశాలాంధ్ర - సంబేపల్లి : సంబేపల్లి మండ లంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో సొంతగూడులేని నిరుపేదల నుంచి దరఖాస్తుల స్వీకరిం చాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పిలుపు ఇచ్చిందని సంబేపల్లి టీడీపీ మండల నాయకులు నాగేశ్వర నాయు డు అన్నారు వారు మీడియాతో మాట్లా డుతూ సొంతిల్లు లేని వారికి గృహ యోగం కల్పించాలని ఎన్డీఏ కూటమి ముందుకు వచ్చిందని పేద బడుగు వర్గాల నుంచి రేషన్ కార్డు ఆధార్ పత్రాలు బ్యాంక్ అకౌంట్, మొబైల్ నెంబర్, ఇంటిపట్టా ఆధారాలు సేకరిం చాలని ప్రభుత్వం ఇప్పటికే గృహ నిర్మా ణ శాఖ వారికి ఆదేశించింద న్నారు. మండలంలోని ప్రజలు స్థానిక గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి పక్కాగృహా లు లేని వారు ఈ నెల 30 లోపు అర్హులైన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని నాగేశ్వర్ నాయుడు కోరారు.

విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ కలిగి ఉండాలి

రీజెన్సీ విద్యాసంస్థల అధినేత:జి.ఎన్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట:చిన్నారులకు విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహపట్ల అవగా హన కల్పించాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, రీజెన్సీ నలంద విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.ఎన్ నాయుడు అన్నారు. గురువారం నలంద పాఠశాలలో ఆయన పాత్రికే యుల సమావేశంలో మాట్లాడుతూ సామాజిక చైతన్యం కల్పించేం దుకు తమ పాఠశాల విద్యార్థులచే పురపాలక పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టేందుకు ప్రణాళికలు రూపొం దించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు తీసుకోనున్నట్లు వివరించారు. యువత బాధ్యతారాహిత్యం సమాజానికి చేటు అని, నేటి పిల్లలే రేపటి పౌరులు కనుక చిన్నారులను, విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే తమ పాఠశాల విద్యార్థులను సమాజ సేవలో భాగం చేసేందుకు ఇప్పటినుంచే పునాదు లు వేస్తున్నట్లు వివరించారు. ఈనెల 24 మరియు డిసెంబర్ ఒకటవ తేదీలలో తమ పాఠశాల సిబ్బంది, 500 మంది విద్యార్థులు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పట్టణ పరిశుభ్రతకు నడుం బిగించి స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ బృహత్తరమైన కార్యక్రమంలో ఆసక్తిగల యువతీ, యువకులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాఠశాల సీఏఓ విజయ్ చందు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా: కడప సిటీ, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.

అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444